ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం


సంపుటి : 01
సంచిక : 161
పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి
గురువారం, 04-01-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

TV
JB
జయభేరి

# రూ.15 లక్షల కోట్ల మార్కెట్ విలువ



**జయభేరి, ముంబై, జనవరి 3**

నూతన సంవత్సరంలో అదానీ గ్రూప్నకు బాగా కలిసొచ్చింది. అదానీహిండెన్బర్గ్ కేసులో సుప్రీంకోర్టు ఒక కీలక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు తర్వాత అదానీ గ్రూప్లోని అన్ని షేర్లు రాకెట్లుగా మారాయి. షేర్లలో విపరీతమైన ర్యాలీ కారణంగా, అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ విలువ ఈ రోజు రూ. 15 లక్షల కోట్లను దాటింది. అదానీ గ్రూప్ షేర్లు బుధవారం ఉదయం నుంచి ఉత్సాహాన్ని కనబరుస్తున్నాయి. అదానీకి చెందిన మొత్తం 10 లిస్టెడ్ కంపెనీ షేర్లు ఇవాళ లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించాయి, ఉదయం సెషన్లో దాదాపు 16 శాతం వరకు పెరిగాయి. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా అన్ని షేర్లలో జోష్ కంటిన్యూ అయింది, పచ్చగా కనిపిస్తున్నాయి. మధ్యాహ్నం ట్రేడింగ్లో, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ దాదాపు 10 శాతం పెరిగింది. అదానీ టోటల్ గ్యాస్లో దాదాపు 7 శాతం పెరుగుదల కనిపించింది. NDTV షేర్ ప్రైస్ దాదాపు 5 శాతం ర్యాలీ చేసింది. అదానీ ఎంటర్ప్రైజెస్ 2 శాతం పైగా జంప్ చేసింది. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ విల్మార్ 4 శాతం మిగతా 2 లో

# హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్..?



**జయభేరి, హైదరాబాద్, జనవరి 3:**

మరో మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగబోతున్నాయి. దీంతో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అదే జోష్ను లోక్సభ ఎన్నికల్లో కొనసాగించాలని భావిస్తోంది. ఈమేరకు బరిలో బలమైన అభ్యర్థులను నిలిపేందుకు యత్నిస్తోంది. ఇందుకు బీజేపీ, బీఆర్ఎస్లోని అభ్యర్థులతో సంప్రదింపులు జరుపుతోంది. మరోవైపు లోక్సభ నియోజకవర్గాలకు మంత్రులను ఇన్చార్జీలుగా నియమించింది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవంతో చతికిల పడిన బీఆర్ఎస్.. లోక్సభ ఎన్నికల్లో సత్తా చాటాలనుకుంటోంది. దీంతో ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది. అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో బలం పుజుకుంది. గతంలో ఒక ఎమ్మెల్యే ఉండగా, తాజాగా 8 మంది గెలిచారు. 19 మంది రెండో స్థానంలో నిలిచారు. చాలా నియోజకవర్గాల్లో ఓట్ల శాతమూ పెరిగింది. దీంతో లోక్సభ ఎన్నికల్లో మరింత పుంజుకోవాలని కమలం పార్టీ కసరత్తు చేస్తోంది.తెలంగాణలో కీలకమైన లోక్సభ నియోజకవర్గం హైదరాబాద్. ఇది ఎంఐఎంకు కంచుకోట. దాదాపు 5 దశాబ్దాలుగా ఇక్కడి నుంచి ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ విజయం సాధిస్తున్నారు. కానీ, ఈసారి ఈ సీటును తన ఖాతాలో వేసుకోవాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగా ఈసారి హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్ను బరిలో దించాలని భావిస్తోంది. హైదరాబాద్ లోక్సభ పరిధిలోని గోషామహల్ ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్ను నిలపడం ద్వారా.. హిందుత్వ వాదాన్ని బలంగా తెలంగాణలో క్షేత్రస్థాయికి తీసుకెళ్లవచ్చనేది బీజేపీ వ్యూహం. మరోవైపు ఎంఐఎంతో దోస్తీకి యత్నిస్తున్న అధికార కాంగ్రెస్తోపాటు ఎంఐఎంకు ఒకేసారి చెక్ పెట్టవచ్చని కమలం పార్టీ ప్లాన్గా కనిపిస్తోంది.హైదరాబాద్ మిగతా 2 లో



# తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టుబడులు

## ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు
## సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు

తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ (ARE&M) భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ మరియు మొబిలిటీ ఎంటర్ప్రైజ్లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్కు అనుగుణంగా అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ACC), లిథియంఅయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్లోని ఇపాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ మిగతా 2 లో

# కేసీఆర్ ను కలువనున్న జగన్



**జయభేరి, హైదరాబాద్, జనవరి 3**

ఏపీ అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్న వేళ రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ఏపీ పాలిటిక్స్లో ఎవరూ ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తూ సీఎం జగన్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. అయితే జగన్ను ఓడించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఏకమవుతున్నాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన కలిపి పోటీ చేస్తున్నట్లు ప్రకటించగా.. ఈ పొత్తులో బీజేపీ కూడా కలిసే అవకాశముందని వార్తలొస్తున్నాయి. ఇక కర్ణాటక, తెలంగాణలో అధికారాన్ని చేపట్టిన హస్తం పార్టీ.. పక్క మిగతా 2 లో

# సర్కార్ స్కూళ్లలో అనాథలకు 2 శాతం సీట్లు




**జయభేరి, హైదరాబాద్, జనవరి 3**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అనాథలకు 2 శాతం కోటా కేటాయించేందుకు కసరత్తు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధికారులకు ఆదేశించారు. పిల్లలను దత్తత తీసుకునేందుకు అనేకమంది ఆసక్తి కనబరుస్తున్నా, నిబంధనలు కఠినంగా ఉండడంతో ఎక్కువమంది ముందుకు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో మిగతా 2 లో




# లోకసభ పై గులాబీ గురి

**జయభేరి, హైదరాబాద్, జనవరి 3**

లోక్సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్.. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమీక్షలో పాల్గొనేందుకు పార్టీ ముఖ్యనేతలు తెలంగాణ భవన్ చేరుకున్నారు. ఇవాళ్టి నుంచి జరగనున్న ఈ సమావేశాలు.. ఈ నెల 21 వరకు కొనసాగుతాయి. మొదటి విడతలో జనవరి 3 నుంచి 12 వరకు నిర్వహిస్తారు. జనవరి 3న ఆదిలాబాద్, 4న కరీంనగర్, 5న చేవెళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి స్థానాలపై సమీక్ష ఉంటుంది. చిన్న బ్రేక్ తర్వాత 16 నుంచి మీటింగ్లు మిగతా 2 లో




2 లో

# కాంగ్రెస్ 420 హామీల పేరుతో బుక్ లెట్

ప్రభాత జయభేరి
jayabheridaily.com

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో అమర్ రాజా

అండ్ డెవెలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ మరియు ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ వెహికల్స్, న్యూ ఎనర్జీ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక పోషిస్తోందని, కొత్త పరిశ్రమల స్థాపనకు తగినంత మద్దతును ఆశిస్తున్నామని అన్నారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో మరిన్ని పెట్టుబడులకు తమ కంపెనీ సంసిద్ధతను ఆయన వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 హామీల పేరుతో బుక్ లెట్

ఆరు గ్యారంటీల హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అందులో ఇప్పటికే మహాలక్ష్మీ పథకంలో భాగంగా బాలికలు, విద్యార్థినులు, మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్లకు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో, హైదరాబాద్లో సిటీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణం అమలు చేస్తోంది. అయితే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోగా అమలు చేస్తామని సైతం రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదంటూ, కాంగ్రెస్ 420 హామీల పేరుతో ప్రతిపక్ష బీఆర్ఎస్ బుక్ లెట్ విడుదల చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు హామీల ఇవి అని బుక్ లెట్ తీసుకొచ్చింది. ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే మోసపూరితంగా ఆచరణ సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ ఇచ్చిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్.. హామీలు అమలను కాంగ్రెస్ పార్టీకి గుర్తుచేసేలా ఈ బుక్ లెట్ రిలీజ్ చేసింది బీఆర్ఎస్. ముందుగానే డిసైడ్ అయ్యారో లేదో తెలియదు కానీ మోసానికి మారుపేరుగా నిలిచే 420 నంబర్ ఉండేలా కాంగ్రెస్ హామీలు ఉన్నాయని ఎద్దేవా చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినరోజు నుంచే సాకులతో హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేస్తుందని ఆరోపించారు. ఏవో కొర్రీలు పెట్టి కొన్ని పథకాలకు లబ్ధిదారులను తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ వేస్తోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తుచేసేందుకు తాము కాంగ్రెస్ 420 హామీల పేరుతో బుక్ లెట్ తీసుకొచ్చామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను.. ఎన్నికల ప్రచారంలో తేదీలతో సహా చెప్పినట్లు అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు, వ్యవసాయ రంగం, విద్యా రంగం, యువత, అమరులు, సాగునీటి రంగం, మైనారిటీ, బీసీలు, మహిళా సంక్షేమం, విద్యా వైద్య రంగాలు, ఉద్యోగుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, హైదరాబాద్ అభివృద్ధి, పర్యాటక రంగం, పర్యావరణం, గృహ నిర్మాణం సహా ఇతర హామీలు మొత్తం కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## లోకసభ పై గులాబీ గురి

నిర్వహిస్తారు. నల్లగొండ, నాగర్కర్నూల్, మహబూబ్నగర్, మెదక్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలు రెండో విడదలతో సమీక్షిస్తారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ సమావేశాలకు మూడురోజుల విరామం ప్రకటించారు. తిరిగి జనవరి 16 నుంచి మిగిలిన నియోజకవర్గాల సన్నాహక సమావేశాలు కొనసాగుతాయి. ఇవాళ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం జరుగుతోంది. ప్రతిరోజూ ఒక లోక్సభ నియోజకవర్గం నాయకులతో సమావేశమై, పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తారు. మీటింగ్కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని కార్యాచరణను రూపొందిస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.ఈ సమావేశాలకు ఆయా లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలందరినీ ఆహ్వానించారు. ఎంపీలు, నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జెడ్పీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు.ఇప్పటికే చేవేళ్ల నుంచి మరోసారి సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డికి పోటీ చేసే అవకాశం ఇచ్చింది బీఆర్ఎస్ నాయకత్వం. ఈ విషయాన్ని రంజిత్ రెడ్డి వెల్లడించారు. దీంతో మిగతా స్థానాల్లో అభ్యర్థులుగా ఎవరిని బరిలోకి దింపుతారు ? సిట్టింగ్ ఎంపీల్లో ఎంతమందికి మళ్లీ పోటీ చేసే ఛాన్స్ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ సమావేశాల్లో వాటిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## కేసీఆర్ ను కలువనున్న జగన్

రాష్ట్రమైన ఏపీలో కూడా బలం పుంజుకునేందుకు కసరత్తులు చేస్తోంది. అందులో భాగంగా జగన్కు వ్యతిరేకంగా ఆయన సొంత చెల్లి షర్మిలను ఏపీలో కాంగ్రెస్ రంగంలోకి దింపుతోంది. కాంగ్రెస్లో చేరుతున్నట్లు ఇప్పటికే వైఎస్ షర్మిల అధికారికంగా ప్రకటించగా.. రేపు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతల సమక్షంలో వైఎస్సార్టీపీని విలీనం చేయనున్నారు.ఈ సమయంలో గురువారం తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్తో ఏపీ సీఎం జగన్ భేటీ కానుండటం కీలకంగా మారింది. గురువారం హైదరాబాద్ రానున్న జగన్.. బంజారాహిల్స్లోని కేసీఆర్ నివాసానికి వెళ్లనున్నారు. ఇటీవల హిప్ రిప్లేస్మెంట్ సర్జరీ చేయించుకున్న కేసీఆర్ను జగన్ పరామర్శించనున్నారు. ప్రస్తుతం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇంత ఆలస్యంగా కేసీఆర్ను జగన్ పరామర్శించనుండటం గమనార్హం. దీంతో ఇరువురి భేటీ తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. కేసీఆర్ యశోదా ఆస్పత్రిలో ఉన్న సమయంలోనే సినీ, రాజకీయ ప్రముఖులందరూ వెళ్లి పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ను పరామర్శించారు.కానీ కేసీఆర్ను సీఎం జగన్ పరామర్శించకపోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఏపీ రాజకీయాల్లోకి షర్మిల ఎంట్రీ ఇవ్వనున్నారనే వార్తలు, టీడీపీజనసేన పొత్తులో బీజేపీ కూడా చేరనుందనే ప్రచారం నేపథ్యంలో కేసీఆర్ను జగన్ కలవనుండటం ఇంట్రెస్టింగ్గా మారింది. కేసీఆర్ను తన రాజకీయ గురువుగా జగన్ భావిస్తారు. జగన్ను తన తమ్ముడిగా కేసీఆర్ భావిస్తారు. కేటీఆర్, జగన్ కూడా మంచి స్నేహితులు. ఈ విషయాన్ని పలు ఇంటర్వ్యూలలో కేటీఆర్ బాహాటంగానే చెప్పారు. జగన్, తాను మంచి మిత్రులమని, కలిసినప్పుడు ఇద్దరం స్నేహపూర్వకంగానే మాట్లాడుకుంటామని కేటీఆర్ చెప్పారు. రాజకీయంగా తమ మధ్య ఎలాంటి విబేధాలు లేవని, రాష్ట్రాల పరంగా ఉంటాయన్నారు. ఈ పరిచయాల క్రమంలో గత ఎన్నికల్లో చంద్రబాబును ఎదుర్కొనేందుకు జగన్కు కేసీఆర్ అండదండలు అందించారని ప్రతిపక్షాలు ఆరోపిస్తూ ఉంటాయి. అలాగే 2018 తెలంగాణ ఎన్నికల్లో కూడా సెటిలర్ల ఓట్లు బీఆర్ఎస్కు పడేలా వైసీపీ హెల్ప్ చేసింది. కేసీఆర్, జగన్ మధ్య ఎలాంటి సన్నిహిత సంబంధాలు ఉన్నాయో వీటిని బట్టి తెలుస్తుందని ప్రతిపక్షాలు విమర్శిస్తూ ఉంటాయి. కానీ ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కేసీఆర్కు జగన్ సహాయం చేయలేదు. బీఆర్ఎస్ ఓడిపోవడంతో కేసీఆర్తో సంబంధం లేనట్లుగానే వైసీపీ వ్యవహరించింది. తెలంగాణ ఎన్నికల ప్రభావం ఏపీ రాజకీయాలపై ఎంతో కొంత ఉంటుంది. ఇక్కడ ప్రభుత్వం మారడంతో ఏపీ ప్రజల మూడ్ కూడా మారుతుందని భావించేవారు ఉంటారు. కేసీఆర్ను జగన్ కలవక చాలా రోజులైంది. దీంతో జరగనున్న భేటీ కీలకంగా మారింది.

# దేశాభివృద్దే కేంద్ర ప్రభుత్వ సంకల్పం

- మేడ్చల్ మండలంలో వికాసిత్ సంకల్ప యాత్ర..
- పాల్గొన్న కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహలాద్ జోషి..

జయభేరి, మేడ్చల్ :
భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పం అని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహలాద్ జోషి అన్నారు. బుధవారం వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మండలంలోని రవల్ కోల్,సైదోని గడ్డ తండాలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర గనుల మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొని వికాసిత్ భారత్ కార్యక్రమం క్యాలెండర్,బుక్ లెట్స్ మరియు బ్రోచర్స్ ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర పథకాలు వాటి వల్ల చేకూర్చే లబ్ది పై వీడియో ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రహలాద్ జోషి మాట్లాడుతూ ప్రతిఒక్కరిని ప్రభుత్వ పథకాల లబ్ధిదారులగా మార్చడమే కేంద్ర సర్కార్ ఉద్యేశం అని స్వాత్రంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన దేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా మారిందన్నారు. 2014 కి ముందు భారత దేశం దుర్భర ఆర్థిక దేశంగా ఉండేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రపంచంలో నిలిపారని కేంద్రమంత్రి జోషి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని అందుకోసం వివిధ రంగాల ద్వారా రూ.2 లక్షల 50 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. నిరుపేదల ఆరోగ్య భరోసా కల్పిస్తూ ఆయుష్మన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల ఆరోగ్యాభీమా అందిస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో 8 కోట్లుగా ఉన్న గ్యాస్ కనెక్షన్లను (అందులో వాజపేయి హయాంలో 5 కోట్లు) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల పథకంలో 9.5 కోట్లకు





పెంచడం జరిగిందన్నారు. తను చిన్నతనంలో 15 ఏళ్లుగా గ్యాస్ కోసం తిరిగిన రాలేదని అప్పట్లో పదవులు ,పలుకుబడి ఉన్నవారికే గ్యాస్ వచ్చేదని కానీ ప్రస్తుతం ఇన్ని గ్యాస్ కనెక్షన్లు పేదలకు అందించడం గర్వంగా ఉందని మంత్రి ప్రహలాద్ జోషి తెలిపారు. గ్రామాలకు మంచినీరు అందించే రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని కానీ మోడీ ప్రభుత్వం జల్ జీవన్ పథకం ద్వారా లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకం లో పైప్ లైన్ ద్వారా మంచినీరు అందించే పనులు పెద్దగా చేపట్టలేదని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైన రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. గత ఐదు సంవత్సరాలుగా దాదాపు 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి గుర్తు చేశారు. గతంలో చిన్న చిన్న వ్యాపారాలు చేయాలంటే రుణాలు పొందాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవని ప్రస్తుతం బ్యాంక్ వల్లే మీ వద్దకు వచ్చి రుణాలు ఇచ్చేలా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందని కేంద్ర మంత్రి ప్రహలాద్ జోషి తెలిపారు. గత కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదుల దాడులు ఉండేవని కానీ నేడు ఉగ్ర దాడులు జరిపే వారి గుండెల్లో నిలిచిన వ్యక్తి నరేంద్రమోదీ అన్నారు. ఎన్నో ఏళ్లుగా భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకున్నాం అని మోడీ గ్యారెంటీ బండితో ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేకూర్చి వారి ఆర్థిక స్థితి మెరుగు పరిచి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే నరేంద్ర మోడీని ఆశీర్వదించాలని ప్రహలాద్ జోషి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతి,ఎంపిపి రజిత,సర్పంచ్ మహేందర్,వ్యవసాయ అధికారి అర్చన,బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు గౌరరం జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఎగ్జామ్స్ కు 10.59 లక్షల మంది

జయభేరి, హైదరాబాద్, జనవరి 2 :
తెలంగాణలో ఇంటర్ పరీక్షా కేంద్రాల సంఖ్య ఈ ఏడాది పెరిగింది. ప్రస్తుత కేంద్రాలకు అదనంగా మరో 32 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా పరీక్షాకేంద్రాలను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గతేడాదితో పోల్చితే ఈసారి 30 వేలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఈ ఏడాది మొత్తం 10,59,233 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఇప్పటివరకు 9,77,040 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. జనవరి 3 వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. విద్యార్థులు రూ.2,500 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చు.ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్ బోర్డు డిసెంబరు 28న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 17న ఎథిక్స్ & హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 19న ఎన్విరాన్మెంటల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు, ఒకేషనల్ పరీక్షలు కూడా ఫిబ్రవరి 28న ప్రారంభంకాన్నాయి. ఇంటర్ ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది తొలిసారిగా ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ను నిర్వహించనున్నారు. ఈ ప్రాక్టికల్స్ను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ థియరీ పరీక్షకు 80 మార్కులకు ఉండనుండగా.. ప్రాక్టికల్ పరీక్షకు 20 మార్కులు ఉండనున్నాయి.

**ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు..**

- 28022024: సెకండ్ లాంగ్వేజ్ పేపర్I
- 01032024: ఇంగ్లిష్ పేపర్I
- 04032024: మ్యాథమెటిక్స్ పేపర్IA, బాటనీ పేపర్I, పొలిటికల్ సైన్స్ పేపర్I
- 06032024: మ్యాథమేటిక్స్ పేపర్IB, జువాలజీ పేపర్I, హిస్టరీ పేపర్I
- 11032024: ఫిజిక్స్ పేపర్I, ఎకనామిక్స్ పేపర్I
- 13032024: కెమిస్ట్రీ పేపర్I, కామర్స్ పేపర్I
- 15032024: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్I, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్I
- 18032024: మోడర్న్ లాంగ్వేజ్ పేపర్I, జియోగ్రఫీ పేపర్I

**ఇంటర్ సెకండ్ పరీక్షలు..**

- 29022024: సెకండ్ లాంగ్వేజ్ పేపర్II
- 02032024: ఇంగ్లిష్ పేపర్II
- 05032024: మ్యాథమెటిక్స్ పేపర్IIA, బాటనీ పేపర్II, పొలిటికల్ సైన్స్ పేపర్II
- 07032024: మ్యాథమెటిక్స్ పేపర్IIB, జువాలజీ పేపర్II, హిస్టరీ పేపర్II
- 12032024: ఫిజిక్స్ పేపర్II, ఎకనామిక్స్ పేపర్II
- 14032024: కెమిస్ట్రీ పేపర్II, కామర్స్ పేపర్II
- 16032024: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్II, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్II
- 19032024: మోడర్న్ లాంగ్వేజ్ పేపర్II, జియోగ్రఫీ పేపర్II

# నిప్పులు చెరిగి సిరాజ్ మియా



జయభేరి, ముంబై , జనవరి 3
దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో మహ్మద్ సిరాజ్.. కెరీర్లోనే అద్భుత స్పెల్తో సఫారీలకు ముచ్చెమటలు పట్టించాడు. సిరాజ్ మియా నిప్పులు చెరిగే బంతులకు ప్రొటీస్ బౌలర్ల వద్ద సమాధానమే కరువైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లోనే సిరాజ్ షాకిచ్చాడు. ఆ జట్టు ఓపెనర్ మార్క్రమ్ను 2 పరుగులకే పెవిలియన్ చేర్చాడు. యశస్వి జైస్వాల్కు క్యాచ్ ఇచ్చిన మార్క్రమ్ ఔటయ్యాడు. తన తర్వాతి ఓవర్లోనే మరోసారి చెలరేగిన సిరాజ్ సౌతాఫ్రికా కెప్టెన్ ఎల్గర్ను 4 పరుగులకే క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో సౌతాఫ్రికా జట్టు 8 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. కాసేపటికే టోనీ డి జోర్జి(2)ని కూడా ఔట్ చేశాడు. ఒకే ఓవర్లో బెడింగ్హామ్ (12), మార్కో జాన్సెన్ (0)ని ఔట్ చేసి సిరాజ్ ఐదు వికెట్లను పూర్తి చేసుకున్నాడు. సిరాజ్ వేసిన తర్వాతి ఓవర్లో వెరినే (15).. స్లిప్లో శుభ్మన్కు చిక్కాడు. దక్షిణాఫ్రికా 18 ఓవర్లకు 45 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో నిలిచింది. ట్రిస్టన్ స్టబ్స్ను బుమ్రా.. కేశవ్ మహరాజ్ను ముఖేష్కుమార్ అవుట్ చేశారు. దీంతో 50 పరుగులకే సఫారీలు ఎనిమిది వికెట్లు కోల్పోయారు. అనంతరం బుమ్రా, ముఖేష్ చెరో వికెట్ తీయడంతో దక్షిణాఫ్రికా 55 పరుగులకే కుప్పకూలింది. సిరాజ్ టెస్ట్ క్రికెట్లో కెరీర్ బెస్ట్ నమోదు చేశాడు. 9 ఓవర్లలో కేవలం 15 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు నేలకూల్చాడు. బుమ్రా రెండు, ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీశారు. టీమిండియా పేసర్ల ధాటికి తొమ్మిది మంది దక్షిణాఫ్రికా బ్యాటర్లు సింగిల్ డిజిట్కే పెవిలియన్ చేరారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో అత్యధిక స్కోరు 15 పరుగులే అంటే భారత సీమర్లు ఎంతలా చెలరేగిపోయారో అర్థం చేసుకోవచ్చు. టీమిండియా పేసర్ల దెబ్బకు సఫారీ జట్టు టాప్ 9 మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్కే పెవిలియన్కు క్యూ కట్టారు. ఈ మ్యాచ్లో టాస్ నెగ్గిన సఫారీ జట్టు కెప్టెన్ డీన్ ఎల్గర్ బ్యాటింగ్ఎంచుకున్నాడు. కెరీర్లో చివరి టెస్టు మ్యాచ్ ఆడుతోన్న ఎల్గర్ కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. సౌతాఫ్రికా తరఫున ట్రిస్టన్ స్టబ్స్ అరంగేట్రం చేశాడు. రెగ్యులర్ కెప్టెన్ టెంబా బావుమా గాయం కారణంగా ఈ మ్యాచ్కు దూరమయ్యాడు. గెరాల్డ్ కోయిట్జీ స్థానంలో లుంగి ఎంగిడి.. కీగన్ పీటర్సెన్కు బదులు కేశవ్ మహరాజ్ తుది జట్టులోకి వచ్చారు. భారత్ జట్టు రెండు మార్పులతో బరిలోకి దిగింది. రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్ ఠాకూర్కు బదులు రవీంద్ర జడేజా, ముకేశ్ కుమార్ తుది జట్టులోకి వచ్చారు. భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ముకేశ్ కుమార్ దక్షిణాఫ్రికా: డీన్ ఎల్గర్ (కెప్టెన్), ఐదెన్ మార్క్రమ్, టోనీ డిజోర్జి, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్హామ్, కైల్ వెర్రీన్నె (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబాడ, నాంద్రీ బర్గర్, లుంగి ఎంగిడి.

## హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్..?

అంటేనే పాతబస్తీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పాత బస్తీలోని మూడు నియోజకవర్గాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. ఒక స్థానంలో విజయం సాధించింది. మొత్త ఏడు నియోజకవర్గాల్లో నాలుగింటిలో బీజేపీ బలం అనూహ్యంగా పెరిగింది. ఇది కూడా తమకు లాభిస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అగ్రెసివ్ హిందుత్వ వాది అయిన రాజాసింగ్ను హైదరాబాద్ బరిలో నిలపడం ద్వారా ఎంఐఎం కంచుకోటను బద్ధలు కొట్టాలన్నది మోదీ వ్యూహంగా కనిపిస్తోంది. పాతబస్తీ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం.. ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్,పశ్చిమ బెంగాల్, గోవా, హరియాణా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పనోటీ చేసి మెరుగైన ఓట్లు సీట్లు సాధించింది. దీంతో ఎంఐఎంకు చెక్ పెట్టాలన్న లక్ష్యంతో మోదీ అడుగులు వేస్తున్నారు.తెలంగాణలో గతంలో ఎంఐఎంపై బలమైన అభ్యర్థిని నిలిపేందుకు ఏ పార్టీలు ప్రయత్నించలేదు. ముఖ్యంగా అధికార పార్టీలన్నీ ఎంఐఎంను ఫ్రెండ్లీ పార్టీగా చూశాయి. దీంతో ఎంఐఎంకు పాత బస్తీపై పట్టు సడలడం లేదు. హైదరాబాద్ లోక్సభ సీటు ఎంఐఎందే అన్న భావన ఏర్పాడింది. కానీ దీనిని మార్చాలని కమలం భావిస్తోంది. గత చరిత్రకు భిన్నంగా.. బలమైన రాజీసింగ్ను ఎంఐఎం అభ్యర్థి అసద్పై పోటీకి పట్టి నెగ్గడంలో కిక్కే వేరుగా ఉంటుంది అన్న ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం హిందుత్వ వాదాన్ని బలంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. ఉత్తర భారతదేశంతోపాటు దక్షిణాదిన కూడా హిందుత్వ వాదం బలపడుతోంది. ఇదే సయంలో అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబోతోంది. ఈతరుణంలో హిందుత్వ ఎజెండాతోనే దేశంలో మూడోసారి అధికారంలోకి రావాలని మోదీ భావిస్తున్నారు. అందుకే బలమైన, కరుడుగట్టి హిందుత్వ వాది అయిన రాజాసింగ్ను హైదరాబాద్ బరిలో నిలపాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది.

## రూ.15 లక్షల కోట్ల మార్కెట్ విలువ

చొప్పున పెరిగాయి. అదానీ పోర్ట్స్, ACC, అంబుజా సిమెంట్ కూడా లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఈ రోజు ట్రేడింగ్లో, కొన్ని అదానీ కంపెనీల షేర్లు కొత్త 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.అదానీ గ్రూప్ హిండెన్బర్గ్ రీసెర్చ్ కేసులో దర్యాప్తునకు సంబంధించిన వివిధ పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఈ రోజు ఏకకాలంలో తీర్పు చెప్పింది. హిండెన్బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై సెబీ నిర్వహిస్తున్న దర్యాప్తును సిట్ లేదా మరేదైనా దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ ఏదైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే, కేంద్ర ప్రభుత్వం & సెబీ దానిని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని కూడా అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. గౌతమ్ అదానీ రియాక్షన్ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్పందించారు. నిజం గెలుస్తుందని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించదని, సత్యమేవ జయతే అంటూ X లో పోస్ట్ చేశారు. తనకు తోడుగా నిలిచినవారికి కృతజ్ఞతలు చెప్పారు. భారతదేశ అభివృద్ధికి అదానీ గ్రూప్ సహకారం కొనసాగుతుందని రాశారు. గత ఏడాది జనవరిలో, అదానీ గ్రూప్పై హిండెన్బర్గ్ రీసెర్చ్ ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్, తన కంపెనీల షేర్ల ధరలను మోసపూరితంగా పెంచిందనేది ఆరోపణల్లో ఒకటి. హిండెన్బర్గ్ ఆరోపణల తర్వాత, SEBI విచారణ చేపట్టింది. దీనిని సుప్రీంకోర్టు పర్యవేక్షించింది.

## సర్కార్ స్కూళ్లలో అనాథలకు 2 శాతం సీట్లు

దత్తత తీసుకునే నిబంధనలు సులభతరం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. జనవరి 2న సచివాలయంలో మహిళ, శిశు సంక్షేమశాఖపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పిల్లల రక్షణ యూనిట్స్కు ట్రైనింగ్ ఇవ్వాలని, ఎన్జీవోల ఆధ్వర్యంలో నడిచినా డిపార్ట్మెంట్ నియంత్రణ ఉండాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఒకటి, రెండు రోజుల పనికోసం వచ్చే వర్కింగ్ ఉమెన్కు ముఖ్యమైన పెద్ద నగరాల్లో శాఖాపరంగా హాస్టళ్లు ఏర్పాటు చేసే ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రా ల బలోపేతం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల దగ్గరే అంగన్వాడీ కేంద్రాలు ఉండేవిధంగా అధికారులు చొరవ చూపాలనన్నారు. అంగన్వాడీలకు వచ్చే పాలను సాధ్యమైనంత వరకు మండలకేంద్రాల్లో ఉన్నడెయిరీల ద్వారా సేకరించాలని, ఇందుకు ఒక పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దులలా పనిచేస్తూ.. శాఖను బలోపేతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక ఇతర ప్రాంతాల నుండి పనికోసం వచ్చే మహిళల కోసం ముఖ్యమైన పెద్ద నగరాల్లో మహిళా సంక్షేమ శాఖ తరపున హాస్టల్స్ ఏర్పాటు చేసే ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని సూచించారు. దీంతో పాటు ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాల ఏర్పాటు చేయాలని అధికారులను సీతక్క ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల దగ్గరే అంగన్వాడీ కేంద్రాలు ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీలలో ప్రీ స్కూల్ పెట్టే అంశంపై అధికారులు ఆలోచన చేయాలన్నారు.స్త్రీనిధిలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల రుణాలను వెంటనే పంపిణీ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఎక్కువ రుణాలు ఇచ్చేలా చొరవ చూపాలని సూచించారు. స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ పనితీరుపై మంగళవారం(జనవరి 2) ఆమె సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రహదారుల వెంట పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయించే చిరు వ్యాపారులకు షెడ్డులు ఏర్పా టు చేయాలని, స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగే విధంగా చొరవ చూపాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అవసరాలు గుర్తించేందుకు స్టడీ టూర్ నిర్వహించాలని, మహిళలంతా స్వయం సహాయక సంఘాల్లో చేరేలా చూడాలని సూచించారు.

# హిందూ దేవుళ్లంటే చులకన



✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 3

అయోధ్యలో ఈనెల 22న అంగరంగ వైభవంగా జరగబోయే రామ మందిర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన ప్రదేశం మనకు కాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను కరీంనగర్ లోని చైతన్యపురిలో ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామమందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందిస్తూ.. "దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామ మందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవు. రాజకీయాలకు అతీతంగా రామ మందిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించుకున్నారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేని ఒవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు" అని పేర్కొన్నారు. "ముస్లిం సమాజంపై ఎంఐఎం క్రమక్రమంగా పట్టు కోల్పోతోంది. సుప్రీం కోర్టు తీర్పును కొందరు ముస్లిం మత పెద్దలు మద్దతిస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఒవైసీ ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం యువతను రెచ్చగొడుతున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ కార్యక్రమం బీజేపీకి సంబంధించినది కాదనే విషయాన్ని ఒవైసీ గుర్తుంచుకోవాలని అన్నారు. "దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును వ్యతిరేకించేలా ఒవైసీ వ్యాఖ్యానించడం సిగ్గు చేటు. ఎంఐఎం నేతలకు కోర్టులు, చట్టాలు, దేశం, దేశభక్తులు, హిందూ సమాజం, హిందూ దేవుళ్లంటే గౌరవం లేదు. చులకన భావంతో చూసే దుర్మార్గమైన పార్టీ. ఎంఐఎం వంటి పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా. ఒవైసీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోవద్దు" అని కోరారు. బీజేపీ ప్రభుత్వం మసీదులను లాక్కోవచ్చంటూ ఒవైసీ వ్యాఖ్యానించడాన్ని బండి సంజయ్ ఖండించారు. "బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని మసీదులను లాక్కుందో, కూల్చిందో ఒవైసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.




## జననేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

✍ జయభేరి, కాప్రా :

సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తన వద్దకు వచ్చిన అభిమానులు,నాయకులు పూల బోకెల బదులు నోట్ బుక్స్ తీసుకొని రావాలని పిలుపు మేరకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. అనంతరం కొత్త సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ మద్ధతు ఉంటుందని నా విజయంతో మరోమారు నిరూపితమైందన్నారు. మీ ప్రేమ, అభిమానాలు నాపై ఎప్పుడూ ఎలాగే ఉండి నాకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరవేరుస్తాం



✍ జయభేరి, జనవరి 3:

మేడ్చల్ జిల్లా కీసర ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ రాజేష్ కుమార్ అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల పక్ష నేతలు హాజరయ్యారు. అనంతరం రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం చర్చించారు. 18 సంవత్సరాలు నిండినవారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని,అదేవిధంగా మార్పులు చేర్పులు ఏమైనా ఉన్న సరి చేసుకోవాలని సూచించారు,ఈ అవకాశం ఈ నెల 22 వ తేదీ వరకు ఉన్నదని తెలిపారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొందరి ఓట్లు తొలగించినారని, బోగస్ ఓట్లు చాలా నమోదు చేశారని తక్షణమే బోగస్ ఓట్లను తొలగించాలని,కాంగ్రెస్ నేతలు కోరారు. అదేవిధంగా ఇటీవల తొలగిపోయిన ఓట్లు మళ్లీ నమోదు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు.

# నన్ను ఆదరించి గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటా

- సన్మాన సభలో ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి



✍ జయభేరి, కాప్రా :

నన్ను ఆదరించి గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ECIL ఎంప్లాయీస్ కో ఆఫ్ హోసింగ్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో Dr.AS రావు నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను అని,ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి, డివిజన్ BRS పార్టీ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి సొసైటీ అధ్యక్షుడు L రాజేశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట్ సంగయ్య, ప్రధాన కార్యదర్శి రామ మూర్తి, కృష్ణ మూర్తి, సోమయ్య చారీ, విజయ కుమార్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.





నూతన సంవత్సరం (2024)లోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహాక అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కెటిఆర్ నీ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన చేర్యాల మండలం చుంచనకోట గ్రామానికి చెందిన ఆలేటి రమేశ్.

✍ జయభేరి, కాప్రా

## కొనసాగుతున్న ప్రజాపాలన



✍ జయభేరి, మేడ్చల్ :

ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటిలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వి.రాములు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని కమిషనర్ తెలిపారు. బుధవారం ప్రజల నుండి వివిధ వార్డులలో 323 ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించమని, 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అర్హులైన వారందరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాములు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



✍ జయభేరి, జనవరి 3:

ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అలసత్వం వహించరాదని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం ఎల్లంపేట, డబిల్ పూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని కౌంటర్లను పరిశీలించారు. అనంతరం కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్న సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు సమర్పించే ప్రతి దరఖాస్తుకు అధికారులు తప్పనిసరిగా రసీదు అందించాలని సూచించారు. ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యం తో ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తోందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీని కలిసిన బీఆర్ఎస్ నేతలు

**రూరల్ మండలాల యువజన నాయకులు నీరజ్ గౌడ్**

✍ జయభేరి, జనవరి 3:

ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ రూరల్ మండలాల యువజన నాయకులు నీరజ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్సీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఎమ్మెల్సీని కోరారు. ఈ కార్యక్రమంలో ,సీనియర్ నాయకులు నూనెముంతల రవీంద్ర గౌడ్, శేఖర్ చారి, అర్జున్, అజయ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ అయోధ్యరాముడి అక్షింతలు



✍ జయభేరి, ఘట్ కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధి లోని అన్నోజిగుడా అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. పోచారం మున్సిపల్ పరిధి లోని అన్నోజిగుడా అయ్యప్ప దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అయోధ్యరాముడి అక్షింతలు ఊరేగిస్తూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన ఉందని శ్రీరాముడి చిత్రపటాలను, కరపత్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అక్షింతలను ప్రజలకు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేద్య నాయక్, కమిషనర్ పశ్య వేమన రెడ్డి, నాయకులు బిక్కు నాయక్, శంకర్ రెడ్డీ, బాలగొనీ చిన్న నర్సింహులు గౌడ్, శంకర్ గౌడ్, KM రెడ్డి, రాదారం యాదగిరి, నల్ల వెల్లి రమేష్ ముదిరాజ్, సత్యం సురేష్ నాయక్, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేతల మధ్య మాటల యుద్ధం

- శామిర్ పేట్ లో రసాభాసగా ప్రజా పాలన
- బిడ్డ నీ లగ్గం చేస్తా: వజ్రష్ యాదవ్
- ఇరువురుకి నచ్చచెప్పిన పోలీసులు



✍ జయభేరి, శామీర్ పేట్, జనవరి 3:

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల గ్రామ పంచాయతీ వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా పాలనా కార్యక్రమం ఉద్రిక్తత కు దారితీసింది. ఈ ప్రజాపాలన కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రష్ యాదవ్, మలిపేద్దిసుదీర్ రెడ్డి, మలిపేద్ది శరత్ చంద్ర రెడ్డిలు హాజరయ్యారు.అనంతరం గ్రామ పంచాయతీ లోనికి వెళ్తున్న వజ్రెష్ యాదవ్ ప్రజాపాలన కేంద్రం పక్కన నిలబడి ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను కలిశారు. కాగా శామీర్ పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్ భుజంపై చేయి వేసి నీ పెళ్లి చేస్తా అనుకుంటూ లోపలికి వెళ్లారు. ఆమాటతో ఒక్కసారిగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నా పెళ్లి చేస్తా అంటావ, ఎలా చేస్తావో చూపించమని ఘర్షణ కు దిగారు. స్థానికులు ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి ఈ రకంగా ప్రవర్తించడంపై గ్రామస్తులు నవ్వుకున్నారు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కాంగ్రెస్ నాయకులను అక్కడినుండి పంపించి గొడవను సద్దుమణిగేలా చేశారు.





## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరవేరుస్తాం

✍ జయభేరి, జనవరి 3:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి నిరుపేదకు చేరేలా కృషి చేస్తామని అనంతారం సర్పంచ్ మెరుగు నర్సింహారెడ్డి, ఎంపిటిసి అఖిలేష్ రెడ్డి లు అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం అనంతారం, లక్ష్మాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అందచేస్తామని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. లబ్దిదారులు సమర్పించిన ప్రతి దరఖాస్తును అధికారులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా లక్ష్మాపూర్ గ్రామంలో సర్పంచ్ సింగం అంజనేయులు, ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మూడుచింతలవల్లి మండల యూత్ ప్రసిడెంట్ కటికెల వైద్యనాథ్ లు కలిసి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వత్సాలదేవి, తహాశీల్దార్ వాణిరెడ్డి, ఎంపివో సునిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## అయోధ్య శ్రీరామ అక్షింతలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ పవిత్రమైన కార్యాన్ని 25వ డివిజన్లలోని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నివాసంలో మంగళహారతులతో అందించి, అనంతరం డివిజన్ కాలనీ పెద్దలు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి దొంతిరి హరిశంకర్ రెడ్డి పవిత్రమైన అయోధ్య శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. తమకు ఇచ్చిన అక్షింతలను తమ పూజ మందిరంలో పెట్టి పూజించాలని కోరారు..



## ఆటో డ్రైవర్ల రాస్తారోకో..




**జయభేరి, ఇల్లందు :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో తమ జీవనభృతిని కోల్పోతున్నామని తమకు న్యాయం చేయాలని ఆటో డ్రైవర్లు బుధవారం కారేపల్లి క్రాస్ రోడ్లో రాస్తారోకో నిర్వహించారు. కారేపల్లి నుండి ఆటోలతో ర్యాలీగా క్రాస్రోడ్కు చేరుకున్న ఆటో డ్రైవర్లు ఇల్లందు 'ఖమ్మం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. మహిళలకు ఉచిత రద్దుచేయాలని, ఆటో డ్రైవర్లకు పరిహారం అందించాలని నినదించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగవెళ్ళి ప్రభాకర్, షేక్ పాష, చింతల శ్రీను, ఖలీలూల్లాఖాన్, షఫీ, పెద్దమ్మ పుల్లయ్య, గౌసు, జావీద్, తోడేటి రమేష్, దుండి సైదులు, దంతాల వెంకట్, జయం నాగేశ్వరరావు, భూక్యా కిషన్, అక్కుల శ్రీను, వెంకన్న, మల్సూర్, మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియూ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు




**జయభేరి, ఇల్లందు :**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పిఆర్ టియూ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్ టియూ మహిళా రాష్ట్ర కార్యదర్శి విజయనిర్మల ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, జిల్లా కార్యదర్శి కే. ప్రసాద్, మండల అధ్యక్షులు జి. మోతిలాల్, లక్ష్మణ్ రాజేష్ ఖన్నా బొమ్మనపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ మరియు తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోడు పట్టాల సమస్యను పరిష్కరించండి

**జయభేరి, ఇల్లందు :**

భద్రాచలం నందు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ని టేకులపల్లి మండలం పోడు రైతులు లక్కీనేని సురేందర్ రావు బుధవారం వారిని కల్పించి, ఎన్నో రోజుల నుండి పోడు పట్టాలు లేక అనేక ఇబ్బందులు కు గురి అవుతున్నారు అని తెలుసుకున్న సురేందర్ రావు వారిని భద్రాచలం తీసుకొచ్చి పిఓ తో మాట్లాడి వారికి పోడు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని పోడు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపుడి సత్యనారాయణ, నాగేంద్ర, టేకులపల్లి మండలం పోడు రైతులు పాల్గొన్నారు.



## తుమ్మలను కలిసిన చెన్నూరి కృష్ణ, మాధవరావు

**జయభేరి, ఇల్లందు :**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం ఇల్లందు కాంగ్రెస్ నాయకులు చెన్నూరి కృష్ణ, పులిగండ్ల మాధవరావు ఆయన ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- ఖమ్మం జర్నలిస్టుల స్థల రేటు తగ్గించే విషయం పరిశీలిస్తాం.. త్వరలో స్థలాలు
- అక్రిడిటేషన్ ల విషయంలో లిబరల్ గా ఉంటాం
- హెల్త్ కార్డులు అందించి కార్పొరేట్ హాస్పటల్స్ లో వైద్యం అందేలా చర్యలు
- ఖమ్మంకు త్వరలో సమాచారశాఖ ఏడి కార్యాలయం
- ఖమ్మం జర్నలిస్టులతో చిట్ చాట్ కార్యక్రమంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**జయభేరి, ఇల్లందు :**

రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు... అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఖమ్మం జర్నలిస్టులతో మంగళవారం ఎస్సార్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన చిట్ చాట్ కార్యక్రమంలో పొంగులేటి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతూన్న కార్యక్రమాలు ఆరు గ్యారంటీ పథకాలు అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రతిపక్షాల హుంకరింపులపై ఘాటుగా స్పందించారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అయినప్పటికీ పథకాల అమల్లో వెనక్కి తగ్గేది లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల లోపే రెండు పథకాలు అమలు చేసిన విషయాన్నీ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదనేది తమ ప్రభుత్వ ఉద్దేశమని దాని కనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. హైద్రాబాద్ లో అనేకమంది జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తనను కలిసి ఇళ్ల స్థలాల సమస్యపై విజ్ఞాపనలు అందజేశారని అందుకు అనుగుణంగా తాము ముఖ్యమంత్రితో చర్చించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయం అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తూ వచ్చిన జీవో ప్రకారం వారికి స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేటు కూడా తగ్గించేందుకు ఉన్న అవకాశాలు అధికారులతో చర్చించి తగ్గించే ప్రయత్నం చేస్తామని అన్నారు. చిట్ చాట్ కార్యక్రమంలో మంత్రి అనేక విషయాలు జర్నలిస్టు ద్వారా తెలుసుకొని వాటికి పరిష్కారం మార్గాలను త్వరలోనే చూస్తామన్నారు. టి యు డబ్ల్యూ జె రాష్ట్ర



ఉపాధ్యక్షులు కే రామనారాయణ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నలజాల వెంకట్రావు, నాగేందర్, నాగేందర్ రెడ్డి, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు సమావేశంలో అనేక విషయాలు మంత్రి దృష్టికి తెచ్చారు.

### త్వరలో ఖమ్మం కి సమాచార శాఖ ఏడి కార్యాలయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం కేంద్రంగా ఉన్న సమాచార శాఖ ఏడి కార్యాలయాన్ని ఇక్కడ నుంచి తరలించి వేరే చోటికి పంపించడం పై జర్నలిస్టులు నాటి నుండి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరిగి ఏడి కార్యాలయాన్ని ఖమ్మంలో ఏర్పాటు చేయాలని మంత్రులకు అనేకమార్లు విజ్ఞప్తి చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో తిరిగి సమాచార శాఖ మంత్రిగా నియమితులైన ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చారు. ముగ్గురు మంత్రులు ఉన్నందున ఏ డి కార్యాలయం ఉంటే పని భారం తగ్గుతుందని, ప్రోటోకాల్ కూడా పాటించేందుకు అవకాశాలు ఉంటాయని, అందువల్ల ఏ డి కార్యాలయం తో పాటు సిబ్బంది, వాహనాల సంఖ్య పెరిగి ఖమ్మంలో మంత్రుల పర్యటనలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలను కూడా అడ్రస్ చేయవచ్చునని జర్నలిస్టు ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలోనే ఖమ్మం కు ఏ డి కార్యాలయాన్ని రప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ శాఖ మనదే అయినందున పెద్ద సమస్య ఉండబోదని అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని అన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలుపై తగిన విధంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని జర్నలిస్ట్ లను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. గతంలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ప్రస్తావించగా పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తామన్నారు. కొంతమంది పాలకులు కక్షపూరితంగా వ్యవహరించి జర్నలిస్టులపై కేసులు పెట్టడం సరైన కాదని అభిప్రాయంతో మంత్రి ఏకీభవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విలేకరులు ఎవరైనా వారి వివరాలు తీసుకొని కేసుల పూర్వాపరాలు చర్చించి వాటిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## గొప్ప విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే

**జయభేరి, ఇల్లందు :**



సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అణగారిన వర్గాల్లో వెనుకబడ్డ జాతులలో వెలుగునివ్వడానికి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి అహర్నిశలు శ్రమించారని, బాలికలకు విద్య ప్రాముఖ్యతను గుర్తించి జ్యోతిరావు పూలే స్థాపించిన మొదటి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరి ఎంతోమంది బాలబాలికలను విద్యావంతులను చేసిన గొప్ప విద్యా ప్రదాత సావిత్రి అని, చిన్నతనంలో ఎన్నో అవమానాలు అవహేళనలు భరించి సమాజంలో గొప్ప త్యాగమూర్తిగా కీర్తించబడినారు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్న త్యాగమూర్తులు ఈ సమాజంలో కొందరే ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియమ్మ, నర్సమ్మ, పద్మావతి, ధనలక్ష్మి, సురేష్ బాబు, సీతామహాలక్ష్మి, విష్ణు ప్రియ, రవీందర్, వీరన్న, లక్ష్మీనారాయణ ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- వార్డు కౌన్సిలర్ బిందు ప్రవీణ్

**జయభేరి, ఇల్లందు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల పథకాన్ని స్థానిక 14 వ వార్డు లో నాలుగు, ఐదు తేదీలలో ఎస్టీ బాలుర హాస్టల్ వద్ద దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్ర ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు పొందేలా ప్రతీ ఒక్కరు సిద్ధంగా ఉండాలని వార్డు కౌన్సిలర్ బిందు ప్రవీణ్ తెలిపారు.

# దళారులను నమ్మకండి..

## అప్లికేషన్ల సైతం అధికారులే ఇస్తారు


- దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్

**జయభేరి, ఇల్లందు :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు బుధవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 10, 11, 12వార్డులలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందేందుకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. దళారులు నమ్మి ఎవరు కూడా మోసపోవద్దన్నారు. అప్లికేషన్లకు సైతం ప్రజల డబ్బు వృధా కాకుండా ప్రజా పాలన ధరఖాస్తులు ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈ శంకర్, కౌన్సిలర్లు జెకె శీను సిలివేరి అనిత , వార రవి నాయకులు మెరుగు కార్తీక్, పెద్దినేని హరిబాబు, రఘువరపు రాకేష్, అక్కపల్లి సతీష్, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం



**జయభేరి, ఇల్లందు :**

ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ భద్రాద్రి జిల్లా అటవీశాఖ అధికారులు భీమ నాయక్ (సి.సి.ఎఫ్.ఓ వరంగల్), కిష్ట గౌడ్ (డి.ఎఫ్.ఓ) లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం మల్లారపు మల్లయ్య, ఎస్టేట్ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఘనంగా జయంతి

**జయభేరి, ఇల్లందు :**



బీఎస్పీ పార్టీ ఇల్లందు కార్యాలయంలో ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి. బడుగు బలహీనుల విద్య దీపం, ఆశా జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజక వర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ.. చదువుల తల్లి, బలహీన వర్గాలకు చదువులు నేర్పిన మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు మరియు సంఘ సేవకురాలు. ఈ దేశంలో మహిళలకు చదువుకోవడానికి పునాది వేసిన గొప్ప నాయకురాలు. పేద వర్గాల మహిళలకు, పిల్లలకు పాఠశాలలు కట్టి విద్యను నేర్పిన గొప్ప విద్యా దాత. ఇంత గొప్ప నాయకురాలు జయంతిని ప్రభుత్వము లాంచనంగా నిర్వహించి, ప్రతి పాఠశాలలో, గ్రామ గ్రామాన నిర్వహించి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అందరికి తెలియజేసే కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇంతటి గొప్ప మహనీయురాలు జీవితం పేద మహిళలందరికీ ఆదర్శమన్నారు. బహుజన రాజ్యంలో ఇలాంటి గొప్ప నాయకురాలి జీవిత చరిత్ర పది రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తెలిసినట్టుగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్, నియోజకవర్గ సీనియర్ నాయకులు రాయల శ్రీను, పప్పుల గోపీనాథ్, లతా కుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివాస్, రాహుల్, రాంప్రసాద్, లోకేష్ మరియు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత..



**జయభేరి, ఇల్లందు :**

ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం, కరెంటుఆఫీస్ క్రాస్ రోడ్ వద్ద బుధవారం ఉదయం ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా ఒక హోండా డియో బైక్ పై (5.5) కేజీ ల ఎండు గంజాయిని వరంగల్ జిల్లా నర్సంపేట కి రవాణా చేస్తూ నర్సంపేటకి చెందిన మార్తా సాయికుమార్, మొహమ్మద్ సోహైల్ పట్టుబడినట్లు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ తెలిపారు. వీరిని విచారించగ ఆంధ్రప్రదేశ్ లోని సీలేరులో గంజాయిని కొనుగోలు చేసి దీనిని తమ ప్రాంతమైన నర్సంపేట కు తీసుకెళ్లి అక్కడ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో 50 గ్రాములు, 100 గ్రాముల ప్యాకెట్లు లాగా తయారు చేసి ఒక్కోటి రూ. 1500 నుండి రూ.2500 వరకు అక్రమంగా విక్రాయిస్తానని తెలిపారు. .తదుపరి (5.5) కేజీల ఎండు గంజాయిని, బైకును, మొబైల్ ను స్వాధీనం చేసుకొని వీరి ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఐ అనిల్, హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు కానిస్టేబుల్స్ సుధీర్, హన్మంతరావు, వెంకటేష్, విజయ్ పాల్గొన్నారు.

## హాట్ స్టార్ స్పెషల్స్ గా వస్తున్న "మిస్ పర్ఫెక్ట్"

లాస్ట్ ఇయర్ "అతిథి", "దయా", "వధువు" వంటి ఎన్నో సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందించిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్..కొత్త ఏడాదిలో "మిస్ పర్ఫెక్ట్" అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ప్రతి పని పర్ఫెక్ట్ గాచేసే మిస్టర్ పర్ఫెక్ట్ ల గురించి మాట్లాడుకుంటుంటాం...కానీ ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్ గా వర్క్ చేసింది, చేయించింది అనేది ఈ వెబ్ సిరీస్ లో హిలేరియస్ గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్. లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఇవాళ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ స్పందిస్తూ 'న్యూ ఇయర్ ను పర్ఫెక్ట్ గా మొదలుపెట్టబోతున్నాం...' అంటూ ట్వీట్ చేసింది. ఈ వెబ్ సిరీస్ హాట్ స్టార్ స్పెషల్స్ గా త్వరలో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ "మిస్ పర్ఫెక్ట్" లాంటి ఒక యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉంది. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్స్ ఎలాంటి మలుపులు తీసుకుంటాయి అనే కథతో ఎంటర్ టైనింగ్ లవ్ స్టోరీగా "మిస్ పర్ఫెక్ట్" ను రూపొందించాం. అన్ని వర్గాల ఆడియెన్స్ ఈ సిరీస్ తో కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను. అన్నారు. నటీనటులు లావణ్య త్రిపాఠి, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు, ఝాన్సీ, హర్షవర్ధన్, మహేశ్ విట్ట, హర్ష రోషన్ తదితరులు.



## తెలుగులో లేడీ ఓరియెంటెడ్ చిత్రం

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరిగా కొనసాగుతున్నది నయనతార. అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్ అని అభివర్ణిస్తారు. గత కొన్నేళ్లుగా మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుందీ భామ. దక్షిణాదిన అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయిక నయనతారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో ఈ భామ తెలుగులో ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని చేయబోతున్నట్లు తెలిసింది. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ సినిమా కోసం నయనతారకు భారీ పారితోషికాన్ని ఆఫర్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. కథలోని కొత్తదనం నచ్చడంతో నయనతార కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఉందని చెబుతున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు. ప్రస్తుతం నయనతార తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉంది.





## అతని నటన అద్భుతం.. దీపికా పదుకోన్ ఫిదా

గతంలో ఎప్పుడూ చూడని పర్‌ఫార్మెన్స్‌తో 'ఫైటర్' సినిమాలో మెప్పించింది బాలీవుడ్ భామ దీపికా పదుకోన్. హృతిక్‌రోషన్‌తో కలిసి నటించిన ఈ చిత్రంలో తనలోని విభిన్న నటీమణిని ఆవిష్కరించినందుకు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్‌పై గతంలో ఈ హాట్‌గాళ్ ఓ రేంజ్‌లో ప్రశంసల వర్షం కురిపించింది. ఆయన ఆలోచనా విధానం అద్భుతం అంటూ కొనియాడింది. అతను సృష్టించిన పాత్రలు ఆడియన్స్ హృదయాల్లో స్టిక్కర్లలా అతుక్కుపోతాయ్.. వాటిని పీక్కోవాలంటే రెండుమూడు రోజులైనా పడుతుంది' అంటూ తెగ పొగిడేసింది. రషెస్ చూస్తున్నప్పుడే గూజ్‌బంప్స్ వచ్చాయి. హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి' కలిగిందని చెప్పుకొచ్చింది కూడా. తన మనసుకు హత్తుకునే యాక్టింగ్, డైరెక్షన్, పాత్రల చిత్రీకరణపై తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పే ఈ బాలీవుడ్ భామ తాజాగా ఓ అమెరికన్ నటుడి ప్రదర్శనకు ఫిదా అయింది. అమెరికన్ నటుడు బ్రాడ్లీ కూపర్ 'మాస్ట్రో' చిత్రంలో లియోనార్డ్ బెర్న్‌స్టెయిన్ పాత్ర పోషించిన విషయం విదితమే. ఈ పాత్రలో ఆయన పర్‌ఫార్మెన్స్ అద్భుతమంటూ దీపికా ప్రశంసల వర్షం కురిపించింది. ఇది గొప్ప ప్రదర్శనల్లో ఒకటిగా ఆమె అభివర్ణించింది. ఇదే విషయాన్ని తన అభిమానులతో పంచుకునేందుకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'మాస్ట్రో' చిత్రంలోని క్లిప్‌ను షేర్ చేసింది ఈ బాలీవుడ్ స్టార్.

## కుర్చీ మడతబెట్టినందుకు కోట్ల వ్యూస్.. కుమ్మేస్తున్న మాస్ బీట్..!

మహేశ్ బాబు ఏంటి.. ఆయన రేంజ్ ఏంటి.. అలాంటి హీరో ఇలాంటి పాట చేయడం ఏంటి..? సరే మహేశ్ బాబును వదిలేయండి.. అసలు త్రివిక్రమ్‌కు ఏమైంది.. ఆయన ఎలాంటి సినిమాలు చేశారు.. ఎంత అద్భుతమైన మాటలు రాస్తాడు.. అలాంటి దర్శకుడి సినిమాలో ఇలాంటి పాటా.. సిరివెన్నెల చనిపోయిన తర్వాత త్రివిక్రమ్ సాహిత్యం కూడా పూర్తిగా దెబ్బ తిందా..? లేదంటే వ్యూస్ కోసం ఆయన కూడా పక్కదారి పడుతున్నాడా అంటూ కుర్చీ మడతబెట్టి పాట విడుదలైన రోజు నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఈ మధ్య కాలంలో ఏ పాటకు రానంత రెస్పాన్స్ కూడా దీనికి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. థమన్ నిజంగా దీనికి అదిరిపోయే మాస్ బీట్ ఇచ్చాడు అనడంలో నో డౌట్.. అందుకే ఆడియన్స్‌కు కూడా అదిరిపోయేలా రీచ్ అయింది కుర్చీ మడతపెట్టి సాంగ్. ముఖ్యంగా కాపీ ట్యూన్ అంటున్నారు కానీ ఈ పాటలో ఇచ్చిన బీట్ వింటుంటే మాత్రం రిపీట్ మోడ్‌లో ప్లే చేయడం ఖాయం. ఒక్కసారి విని ఊరుకునే పాటైతే కాదు ఇది.. రేపు థియేటర్స్‌లో గుంటూరు కారం రేంజ్ పెంచే పాట కూడా ఇదే అవుతుందని నమ్మకంగా ఉన్నారు దర్శక నిర్మాతలు. నాగవంశీ అయితే ఫ్యాన్స్‌కు ఈ పాట విషయంలో చాలానే చెప్పుకొచ్చాడు. ఈయన మాట్లాడిన ఓ ఫోన్ కాల్ లీక్ అయింది. అందులో మాట్లాడుతూ.. కుర్చీ మడతబెట్టి పాటలో మహేశ్ బాబు చేసిన డాన్సులకు థియేటర్స్ ఊగిపోతాయంటున్నాడు. సెకండాఫ్ మొత్తానికి ఆ పాట హైలైట్ అవుతుందని.. అందులో చాలా మాస్ స్టెప్స్ ఉన్నాయని చెప్పుకొచ్చాడు వంశీ. మరోవైపు త్రివిక్రమ్‌ను తిడుతున్నా కూడా మరోవైపు ఈ పాటను చూస్తూనే ఉన్నారు ఆడియన్స్. గుంటూరు కారంలో ముందు విడుదలైన ధమ్ మసాలా, తర్వాత వచ్చిన ఓ మై బేబీ పాటలకు వచ్చిన వ్యూస్ కంటే నాలుగు రోజుల్లోనే కుర్చీ మడతబెట్టి పాటకు డబుల్ వ్యూస్ వచ్చాయంటే దీని రీచ్ అర్థమవుతుంది. రాబోయే రోజుల్లోనూ ఈ పాట హవా ఇలాగే కంటిన్యూ అవ్వడం అయితే ఖాయం. ఇక లిరిక్స్ అంటారా.. ఈ మధ్య కాలంలో ఏ సినిమా పాటలోనూ అర్థవంతమైన సాహిత్యం ఉండటం లేదు. అలాంటప్పుడు కేవలం త్రివిక్రమ్‌ను మాత్రమే నిందిస్తే సరిపోదు. అది అందరూ కలిసి తీసుకోవాల్సిన బాధ్యత. అందుకే ఎవరేం అనుకున్నా కూడా గుంటూరు కారం సినిమాకు అడిషనల్ అట్రాక్షన్ ఇచ్చిన పాట మాత్రం కుర్చీ మడతబెట్టే..! అందుకే మహేశ్ బాబు కూడా డ్యాన్సుల దగ్గరికి వచ్చేసరికి ఎక్కడా తగ్గలేదు. ఈ మధ్య కాలంలో ఆయన నుంచి ఇలాంటి మాస్ స్టెప్పులు అయితే చూడలేదు. అభిమానుల కోసం రెచ్చిపోయి చేశాడు సూపర్ స్టార్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com